సాధారణ ప్రసవాల సంఖ్య పెంచాలి

- అత్యవసరమైతేనే సిజేరియన్ చేయాలి
- పెద్దపల్లి కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్

పెద్దపల్లి: మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్

పెద్దపల్లి, ఫిబ్రవరి 9 : జిల్లాలో సాధారణ ప్రసవాల సంఖ్య పెంచాలని, సిజేరియన్లు తగ్గించాలని కలెక్టర్ ముజామ్మిల్‌ఖాన్ సూచించారు. సిజేరియన్ల నియంత్రణకు తీసుకోవాల్సిన చర్యలపై జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ గైనకాలజిస్టులు, వైద్యాధికారులు, ఆరోగ్య కార్యకర్తలు, ఏఎన్ఎంలు, సూపర్‌వైజరలతో సమీకృత కలెక్టరేట్‌లో శుక్రవారం వేర్వేరుగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, సాధారణ ప్రసవాల వల్ల కలిగే లాభాలు, సిజేరియన్లతో కలిగే నష్టాలపై ప్రైవేట్ ప్రముఖ గైనకాలజిస్టులు చిన్న వీడియోలు రూపొందించాలని, వాటిని వాట్సాప్, ఇతర సామాజిక మాధ్యమాల ద్వారా విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు. జిల్లాలో సిజేరియన్లు తగ్గించేందుకు ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని వైద్యాధికారులను ఆదేశించారు. ప్రైవేట్ వైద్యశాలల్లో సిజేరియన్లు అధికంగా జరుగుతున్నాయని, వాటిని తగ్గించాలని సూచించారు. సాధారణ ప్రసవాల సంఖ్య పెంచేందుకు ప్రభుత్వ, ప్రైవేట్ డాక్టర్లు, వైద్యశాఖ అధికారులు సమన్వయంతో ప్రణాళిక బద్ధంగా కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. మొదటి కాన్పు సాధారణ ప్రసవానికి ప్రాధన్యమివ్వాలని, అత్యవసరమైతేనే సిజేరియన్ చేయాలన్నారు. జిల్లాలో సిజేరియన్లు తగ్గించేందుకు స్వల్పకాలిక, దీర్ఘకాలిక వ్యూహాలతో ముందుకు వెళ్లాలన్నారు. మొదటి కాన్పు గర్భిణులకు సాధారణ ప్రసవం జరిగేలా చేయాల్సిన వ్యాయామాలపై అవగాహన కల్పించాలన్నారు. సమావేశంలో డీఎంహెచ్‌వో డా కే ప్రమోద్‌కుమార్, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రమాకాంత్, డిప్యూటీ డెమో వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

'ప్రజాపాలన'లో అర్హులను ధ్రువీకరించాలి

పెద్దపల్లి టౌన్, ఫిబ్రవరి 9: ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమంలో తీసుకున్న దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి అర్హులను త్వరగా ధ్రువీకరించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆదేశించారు. పెద్దపల్లి మున్సిపాలిటీ 13వ వార్డులో ప్రజాపాలన దరఖాస్తుల సవరణ కార్యక్రమాన్ని పరిశీంచారు. ప్రభుత్వం రూ. ఐదు వందలకే గ్యాస్ సిలిండర్ అర్హులకు ఇచ్చేందుకు సిద్ధమైందన్నారు. క్షేత్రస్థాయి అధికారులు ప్రతి ఇంటికి వెళ్లి తప్పనిసరిగా వివరాలు సేకరించాలని ఆదేశించారు. ఇక్కడ మున్సిపల్ కమిషనర్ తోట వెంకటేశ్, కౌన్సిలర్ సోని-శ్రీకాంత్ ఉన్నారు.

డైరీ విడుదల

కేవీపీఎస్ సామాజికోద్యమ ప్రస్థానం డైరీని కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్ విడుదల చేశారు. నాయకులు కేవీపీఎస్ నాయకులు కల్లెపల్లి అశోక్, శ్రావన్, ప్రశాంత్, పాల్గొన్నారు.

అర్హులను ఎంపిక చేయాలి

పెద్దపల్లి రూరల్, ఫిబ్రవరి 9: గౌరెడ్డిపేట, ముత్తారం గ్రామాల్లో జడ్పీ సీఈవో శ్రీనివాస్, ఎంపీడీవో ఎం.రాజు, ఎంపీవో సుదర్శన్ శుక్రవారం పర్యటించారు. ప్రభుత్వ పథకాలకు అర్హులైన వివరాలు సేకరించాలన్నారు. వారి వెంట పలువురు అధికారులు, సిబ్బంది ఉన్నారు.

రామగిరి ఎంపీడీవో సస్పెన్షన్

పెద్దపల్లి, ఫిబ్రవరి9: రామగిరి ఎంపీడీవోపై సస్పెన్షన్ వేటు పడింది. ప్రొటోకాల్ నిబంధనలు విస్మరించి, విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఎంపీడీవో రమేశ్‌ను సస్పెండ్ చేస్తూ కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. కమాన్‌పూర్ ఎంపీడీవో రమేశ్ రామగిరికి డిప్యూటేషన్‌పై వెళ్లి విధులు నిర్వహిస్తున్నారు. ప్రభుత్వ కార్యక్రమాల్లో ప్రొటోకాల్ విస్మరించడం, నిర్లక్ష్యంగా వ్యవహరించడాన్ని గుర్తించినట్లు కలెక్టర్ తెలిపారు. గత నెల 31న జరిగిన కార్యక్రమంలో సైతం శిలాఫలకంలో ప్రొటోకాల్ పాటించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ పాత తేదీతో ఉన్న శిలాఫలకం పెట్టి బాధ్యత రహితంగా ఉన్న కారణంగా షోకాజ్ నోటీసులు జారీ చేశామని తెలిపారు. క్రమశిక్షణ ప్రొసీడింగ్స్ ముగిసే వరకు సస్పెన్షన్ కొనసాగుతుందని పేర్కొన్నారు. సస్పెన్షన్ కాలంలో ఎంపీడీవో తన (కలెక్టర్) అనుమతి లేకుండా హెడ్‌క్వార్టర్ వదిలి వెళ్లొద్దని కలెక్టర్ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

కాపర్ వైరు చోరీ

సుల్తానాబాద్ రూరల్, ఫిబ్రవరి 9: నారాయణపూర్ శివారులోని వ్యవసాయానికి సంబంధించిన 25 కేవీ టాన్స్‌ఫార్మర్‌లోని కాపర్ వైరును గుర్తు తెలియని దుండగులు అపహరించారు. గ్రామస్తులు, విద్యుత్ అధికారులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. ఈ నెల 7న రాత్రి ఎవరూ లేని సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు ట్రాన్స్‌ఫార్మన్‌ను పగుల గొట్టి అందులోని వైరు చోరీ చేశారు. శుక్రవారం ఉదయం రైతులు పొలాల వద్దకు వెళ్లడంతో విషయం తెలిసింది. వెంటనే ఈ విషయాన్ని విద్యుత్ ఏఈ శంకర్, లైన్ మైన్ రాజుకు తెలుపగా వారు సంఘటన స్థలానికి చేరుకున్నారు. చోరీ అయిన కాపర్ వైరు విలువ రూ. లక్ష వరకు ఉంటుందని విద్యుత్ అధికారులు పేర్కొన్నారు. అనంతరం పోలీసులకు సమాచారం ఇచ్చారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

జూలపల్లి, ఫిబ్రవరి 9 :జూలపల్లిలోని 'జూపిటర్' ఉన్నత పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. కరీంనగర్‌లో ఇటీవల నిర్వహించిన 'అబాకస్ అండ్ వేదిక్ మ్యాథ్స్' పోటీల్లో సీనియర్, జూనియర్, స్టార్ జూనియర్ విభాగాల్లో బొంగాలి శ్రీశాంత్, పూరెల్ల వీణ, పూరెల్ల శ్రీశాన్వి, వడ్లకొండ శ్రీవర్ష, ఒడ్నాల అచ్యుత్, ఒడ్నాల శ్రీనిజ ప్రతిభ చూపారు. ఈ నెల 25న హైదరాబాద్‌లో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాదించినట్లు కరస్పాండెంట్ అందె కుమార్ తెలిపారు.

విండో అభివృద్ధికి కృషి

జూలపల్లి, ఫిబ్రవరి 9 :జూలపల్లి సింగిల్ విండో అభివృద్ధిలో అందరూ భాగస్వాములు కావాలని చైర్మన్ కొంజర్ల వెంకటయ్య కోరారు. సంఘం కార్యాలయంలో శుక్రవారం త్రైమాసిక సమావేశం నిర్వహించారు. మండల కేంద్రంలో విండో గోదాం ఎరువుల నిల్వలకు సరిపోవడం లేదని, గోదాం విస్తరణ పనులు మొదలు పెట్టాలని నిర్ణయించారు. కుమ్మరికుంటలో ప్రైవేట్ స్థలం కొనుగోలు చేసి గోదాం నిర్మించాలని, బ్యాంక్ పునరుద్ధరణకు చర్యలు తీసుకుంటామని తీర్మానం చేశారు. వైస్ చైర్మన్ ముత్తులింగం, సీఈవో సురేశ్, డైరెక్టర్లు ఉన్నారు.

భక్తులకు మెరుగైన సౌకర్యాలు

సుల్తానాబాద్‌రూరల్,ఫిబ్రవరి 9: సమక్క-సారలమ్మ జాతరకు వచ్చే భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు పనులు ముమ్మరం చేశామని ఉత్సవ కమిటీ చైర్మన్ మూల హరీశ్ గౌడ్ తెలిపారు. మండలంలోని నారాయణపూర్ శివారులో సమ్మక్క-సారలమ్మ జాతర ఏర్పాట్లను ఉత్సవ కమిటీ సభ్యులు శుక్రవారం పరిశీలించారు. అమ్మవార్ల గద్దెలకు రంగులు వేయించే పనులను ప్రారంభించారు. భక్తుల సౌకర్యార్థం ఒక బావి, 5 చేతి పంపులు, షవర్లు ఏర్పాటు చేస్తున్నామని, చుట్టు పక్కల 12 ఎకరాల వ్యవసాయ భూములను లీజుకు తీసుకున్నట్లు తెలిపారు.

కాల్వశ్రీరాంపూర్, ఫిబ్రవరి 9: మీర్జంపేటలో సమ్మక్క-సారలమ్మ జాతర పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. గ్రామం నుంచి మానేరు వాగు ఒడ్డు వరకు గల రహదారి మరమ్మతు పనులు శుక్రవారం ప్రారంభించారు. జేసీబీతో రోడ్డు చదును చేయించి, గుంతల్లో మొరం పోయించారు. వీధి దీపాలు ఏర్పాటు చేశారు. కమిటీ చైర్మన్లు ఉయ్యాల సుమన్, అశోక్, సభ్యులు మాజీ ఎంపీటీసీ పోశాల సదానందం, మాజీ సర్పంచులు పుప్పాల నాగార్జునరావు, సిరికొండ కొమురయ్య, సభ్యులు తిరుపతి పాల్గొన్నారు.

పోస్టర్ విడుదల

పెద్దపల్లి రూరల్, ఫిబ్రవరి 9: మం డలంలోని తుర్కలమద్దికుంట, హ న్మంతునిపేట, పెద్దకల్వల గ్రామాల్లో నిర్వహించే సమ్మక్కసారలమ్మ జాతర పోస్టర్లను ఉత్సవ కమిటీ బాధ్యులు శుక్రవారం విడుదల చేశారు. జాతరకు వచ్చే భక్తుల సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లు ఇప్పటికే పూర్తి చేశారు. కార్యక్రమాల్లో నిర్వాహకులు, అధికారులు పాల్గొన్నారు.

ఘనంగా ఆదివరాహ స్వామి కల్యాణోత్సవం

స్వామివారి కల్యాణం జరిపిస్తున్న అర్చకులు

కమాన్‌పూర్, ఫిబ్రవరి 9ః కమాన్‌పూర్‌లో ఆదివరాహ స్వామి కల్యాణోత్సవం వైభవంగా జరిగింది. ఆలయ ఆవరణలోని కల్యాణ మండపంలో శుక్రవారం స్వామివారి మాస కల్యాణోత్సవం కన్నుల పండువగా నిర్వహించారు. ఉత్సవ విగ్రహాలను ఊరేగించి వేద మంత్రోచ్చరణల మధ్య కల్యాణం జరిపించారు. భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు.

మరమ్మతు పనుల్లో వేగం పెంచాలి

యైటింక్లయిన్ కాలనీ ఫిబ్రవరి 9: ఓసీపీ-3 ప్రాజెక్టు ఉత్పత్తిలో ముఖ్య భూమిక పోషించే యంత్రాల మరమ్మతు పనుల్లో వేగం పెంచాలని ఆర్జీ-2 ఎస్ఓటూజీఎం బచ్చ రవీందర్ అధికారులకు సూచించారు. శుక్రవారం ఆర్జీ-2 పరిధిలోని ఓసీపీ-3 బేస్ వర్క్‌షాప్, షావల్ అండ్ డ్రిల్ సెక్షన్‌లో మలీ డిపార్టుమెంట్ కమిటీ పర్యటించింది. అనంతరం ఉద్యోగులతో రక్షణ ప్రతిజ్ఞ చేయించారు. బ్రాంచ్ కార్యదర్శి జీగురు రవీందర్, ప్రాజెక్టు అధికారి మధుసూదన్, కమిటీ సభ్యులు నర్సింహరావు, రాజేంద్రప్రసాద్, మురళీకృష్ణ, వెంకటరామచంద్రం,రమేశ్, తదితరులు ఉన్నారు.

బొగ్గు పరిశ్రమలను నిర్వీర్యం చేసే కుట్ర

విలేకరులు సమావేశంలో మాట్లాడుతున్న సీతారామయ్య

యైటింక్లయిన్ కాలనీ ఫిబ్రవరి 9 : మోదీ సర్కారు దేశంలోని బొగ్గు పరిశ్రమలను నిర్వీర్యం చేసేందుకు కుట్ర పన్నుతోందని ఏఐటీయూసీ అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య ఆరోపించారు. శుక్రవారం ప్రెస్ భవన్‌లో విలేకరులతో మాట్లాడారు. సింగరేణిలో నాలుగు బ్లాకులతోపాటు తాడిచెర్ల బొగ్గు బాయిని ప్రైవేటుపరం చేసేందుకు కేంద్రం యత్నిస్తున్నదని విమర్శించారు. సింగరేణిలో గుర్తింపు సంఘంగా గెలిచి రెండు నెలల గడుస్తున్నా అధికారికంగా లెటరు ఇవ్వకపోవడం అన్యాయమన్నారు. ఏఐటీయూసి ప్రధాన కార్యదర్శి రాజ్‌కుమార్, నాయకులు ఎల్. ప్రకాష్, వైవీరావు, మడ్డి ఎల్లయ్య, వీరభద్రయ్య, ముస్కె సమ్మయ్య, రాజారత్నం, జీగురు రవీందర్, తిరుపతి, అన్నారావు, మహేందర్, ఆవుల రవికుమార్, సాగర్, సంపత్‌రెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, రవీందర్, రమేశ్ పాల్గొన్నారు.

సమ్మెలో కార్మికులు భాగస్వాములు కావాలి

గేట్ మీటింగ్‌లో కార్మిక సంఘాల నాయకులు

జ్యోతినగర్, ఫిబ్రవరి 9: కేంద్ర సర్కారు కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఈ నెల 16న తలపెట్టిన దేశవ్యాప్త సమ్మెలో ఎన్టీపీసీ కాంట్రాక్ట్ కార్మికులు భాగస్వాములు కావాలని కార్మిక సంఘాల నేతలు పిలుపునిచ్చారు. శుక్రవారం ఎన్టీపీసీ కాంట్రాక్ట్ కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో ఎన్టీపీసీ నంబర్ 2 గేట్ వద్ద జరిగిన గేట్‌మీటింగ్‌లో మాట్లాడుతూ కార్మికులు సంఘటింతగా హక్కుల కోసం ఉద్యమించాల న్నారు. ఇక్కడ సీఐటీయూ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి ముత్యంరావు, ఐఎఫ్‌టీయూ నేతలు విశ్వనాథ్, తోకల రమేశ్, నరేశ్, ఏఐటీయూసీ నేతలు సునీల్, ఎన్టీపీసీ జేఏసీ నేతలు నాంసాని శంకర్, చిలుక శంకర్, సీహెచ్ ఉపేందర్, గీట్ల లక్ష్మారెడ్డి, ఈ భూమయ్య, నాగభూషణం, ఏ శ్రీనివాస్, ఆర్ రాజమల్లయ్య, ఆర్ లక్ష్మణ్, జమీల్ ఉన్నారు.

భూసేకరణపై సమావేశం

రామగిరి, ఫిబ్రవరి 9: జాతీయ రహదారి 163జీ నిర్మాణం కోసం భూసేకరణలో భాగంగా ఆదివారంపేటలో మంథని ఆర్డీవో హనుమా నాయక్ శుక్రవా రం సమావేశం నిర్వహించారు. గ్రామంలో భూసేకరణకు సంబంధించి అవార్డు విచార ణ చేపట్టారు. భూమికి పరిహారం ఆర్ఎఫ్‌సీ టీ ఎన్ఏఆర్ ఆర్-2013 చట్టం ప్రకారం ప్ర భుత్వం చెల్లిస్తుందన్నారు. రైతుల సందేహాలను నివృత్తి చేశారు. ప్రత్యేక అధికారి దుర్గా ప్రసాద్, తహసీల్దార్ రాంచందర్, మాజీ సర్పంచ్ కుమార్, భూ నిర్వాసితులు పాల్గొన్నారు.

ప్రభుత్వ కళాశాలలో చేరాలి

రామగిరి,ఫిబ్రవరి 9: పదో తరగతి అనంతరం విద్యార్థులు ప్రభుత్వ కళాశాలలో చేరాలని మంథని బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సయ్యద్ సలీం కోరారు. నాగెపల్లి, బేగంపేట జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో పదో తరగతి విద్యార్థులతో శుక్రవారం సమావేశమయ్యారు. ప్రభుత్వ కళాశాలలో చేరితే చదువుతోపాటు కల్పించే ప్రయోజనాలను వివరించారు. కార్యక్రమంలో హెచ్ఎం హైమావతి, అధ్యాపకులు ఝాన్సీ, శ్రీధర్ రావు, తిరుమల్, ఎల్ఆర్‌కే రెడ్డి, శ్రీదేవి పాల్గొన్నారు.

సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాల ఛేదన

పెద్దపల్లి టౌన్, ఫిబ్రవరి 9: సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాల ఛేదనతో పాటు నేరస్తులను త్వరగా పట్టుకునే అవకాశం ఉంటుందని సీఐ కృష్ణ తెలిపారు. జిల్లా కేంద్రంలో సీసీ కెమెరాల ఏర్పాటుకు పలు కూడళ్లను శుక్రవారం పరిశీలించారు. ఎక్కువగా రాజీవ్ రహదారిపై ప్రమాదాలు జరుగుతున్నాయని, ప్రమాదానికి కారణమైన వాహనాలు గుర్తు పట్టడానికి సీసీ కెమెరాలు పోలీసులకు తోడ్పాటు అందిస్తాయని చెప్పారు. జిల్లా కేంద్రం కావడంతో వివిధ రాష్ట్రాల నుంచి రైల్వే మార్గం ద్వారా ఇక్కడికి వచ్చి చోరీలకు పాల్పడుతున్నారని వివరించారు. ప్రధానంగా జిల్లా కేంద్రంలో చోరీలు, రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు నిందితులను కోసం గుర్తించేందుకు సీసీ కెమెరాలు ఉపయోగపడుతాయని పేర్కొన్నారు. ఇక్కడ ఎస్ఐ 2 మల్లేశ్, తదితరులు ఉన్నారు.

అధికారులతో కోల్ మూవ్‌మెంట్ ఈడీ మీటింగ్

గోదావరిఖని, ఫిబ్రవరి 9: సింగరేణి కోల్ మూవ్‌మెంట్ ఈడీ జే అల్విన్ రామగుండం రీజీయన్ జీఎంలు, ఉన్నతాధికారులతో విద్యుత్ పరిశ్రమలకు బొగ్గు రవాణాపై శుక్రవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. అనంతరం ఈడీ మాట్లాడుతూ విద్యుత్ పరిశ్రమల అభ్యర్థన మేరకు సింగరేణి బొగ్గు ఉత్పత్తి చేయాలని సూచించారు. త్వరితగతిన రవాణా అయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు. ఆర్జీ-1,2జీఎంలు చింతల శ్రీనివాస్, సూర్యనారాయణ, ఇంజినీర్ రాంమ్మూర్తి, పీవో చంద్రశేఖర్, ఏజెంట్ చిలక శ్రీనివాస్, సై దులు, ఇంజినీర్ ఎన్‌వీరావు, మదన్‌మోహన్, సురేందర్ రాజు, శ్రీనివాస్ ఉన్నారు. కాగా, జీడీకే-5 ఓసీపీని ఈడీ సందర్శించారు. బొగ్గు ఉత్పత్తి, రవాణాపై అధికారులతో చర్చించారు.

జీడీకే ఓసీపీ-5లో మల్టీ డిపార్ట్‌మెంటల్ మీటింగ్

గోదావరిఖని, ఫిబ్రవరి 9: సింగరేణి జీడీకే ఓసీపీ-5లో శుక్రవారం మల్టీ డిపార్ట్‌మెంటల్ సమావేశం జరిగింది. మన సంస్థ మన గని, మన బాధ్యతలను వివరించారు. ఆర్జీ-1 జీఎం చింతల శ్రీనివాస్ ముఖ్యతిథిగా హాజరై సమావేశాన్ని ప్రారంభించారు. కమిటీ అధికారులు అన్ని షిఫ్టుల సూపర్‌వైజర్లు, ఉద్యోగులకు అవగాహన కల్పించారు. అంకితభావం, సమష్టి కృషితో నాణ్యత, ఉత్పత్తి, ఉత్పాదకత పెంచే లక్ష్యంతో కంపెనీ వ్యాప్తంగా సమావేశాలు నిర్వహిస్తున్నామన్నారు. ఇక్కడ అధికారులు లక్ష్మీనారాయణ, రాంమ్మూర్తి, ఆంజనేయులు, అమరేందర్‌రెడ్డి, చంద్రశేఖర్, ఎన్‌వీరావు, రామస్వామి, ప్రభుదాస్ ఉన్నారు.

కళాకారుల అవగాహన

కమాన్‌పూర్, ఫిబ్రవరి 9: గుండారంగ్రామంలో రాష్ట్ర సాంస్కృతిక సారథి కళాకారుల బృందం పరిసరాల శుభ్రత, డ్రగ్స్, గంజాయి, మత్తు పదార్థాలు, తదితర అంశాలపై అవగాహన కల్పించారు. కళాకారులు జనగా మరాజనర్సు, ఇ.పద్మ, వెంకన్న ఉన్నారు.

నిర్దేశిత లక్ష్యాలు సాధించాలి

రామగిరి, ఫిబ్రవరి 9: సమష్టి కృషితో నిర్దేశిత లక్ష్యాలను సాధించాలని సింగరేణి ఏపీఏ జీఎం కే వెంకటేశ్వర్లు అన్నారు. ఏఎల్‌పీ గనిలో శుక్రవారం నిర్వహించిన మల్టీ డిపార్ట్‌మెంటల్ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. వచ్చే ఆర్థిక సంవత్సరానికి నిర్దేశించుకున్న 77 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను అధిగమించడానికి యంత్రాలను పూర్తి స్థాయిలో వినియోగించి భద్రతతో కూడిన ఉత్పత్తి సాధించడానికి కృషి చేయాలన్నారు. పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. సమావేశంలో ఏఐటీయూసీ బ్రాంచీ సెక్రెటరీ ఎంఆర్‌సీ రెడ్డి, ఐఎన్‌టీయూసీ ఉపాధ్యక్షుడు కోట రవీందర్, ఇంజినీర్ సీతారామం, ఎస్‌వోటు జీఎం బైద్య, ఫైనాన్స్ జీఎం శ్రీనివాసులు, వెంకటరమణ, పీఏ నాగేశ్వరరావు, చంద్రశేఖర్, మారుతి, జనార్దన్, గంగాధర్, కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

వోల్వో డంప్ ట్రక్ ఆపరేటర్ శిక్షణ

గోదావరిఖని, ఫిబ్రవరి 8:సింగరేణి సోషల్ రెస్పాన్స్‌లో భాగంగా నిరుద్యోగ యు వతకు ఓసీపీల్లో భారీ యంత్రాలు వోల్వో డంప్ ట్రక్ ఆపరేటర్ శిక్షణను శుక్రవారం స్థానిక జేఎల్ఎన్ స్టేడియంలో జీఎం చింతల శ్రీనివాస్ హాజరై ప్రారంభించారు. 55 మంది కి వోల్వో డంప్ ట్రిక్ శిక్షణ ఇస్తున్నామని చెప్పారు. వీరికి 18 రోజులు ఎంవీటీసీ నందు బేసిక్ ట్రైనింగ్ ఇవ్వడం జరిగిందని, తదుపరి వోల్వో డంప్ ట్రిక్ మీద 12 రోజులు ప్రాక్టికల్ శిక్షణలో భాగంగా మెళకువలు నేర్పిస్తామన్నారు. శిక్షణ తర్వాత 46 రోజుల పాటు ఆన్ దిజాబ్ ట్రైనింగ్, చివరలో రెండు రోజుల పీడ్‌బ్యాక్ క్లాసులు నిర్వహించి అర్హత గల అభ్యర్థులను వోల్వో పరేటర్ గుర్తింపు సర్టిఫికెట్లు అందజేస్తామని చెప్పారు. ఇక్కడ ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ ఆరెల్లి పోచం, సీఎంఓఏఐ అధ్యక్షుడు మల్లేశ్, ఎస్ఓటూ జీఎం రాంమోసెస్, ఏజీఎం పర్సనల్ లక్ష్మీనారాయణ, ఇంజనీరు రాంమ్మూర్తి, టీటీసీ డీజీఎం వెంకటరమణ, వోల్వో కంపెనీ స్కిల్ డీఎం హరిబాబు, సారంగపాణి ఉన్నారు.

మెటీరియల్ అందుబాటులో ఉంచాలి

పెద్దపల్లి, ఫిబ్రవరి9: జిల్లాలోని గ్రంథాలయాల్లో పోటీ పరీక్షల మెటీరియల్ అందుబాటు లో ఉంచాలని అదనపు కలెక్టర్ జే అరుణశ్రీ సంబంధిత అధికారులకు సూచించారు. కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో జిల్లా గ్రంథాలయ సంస్థ సర్వసభ్య సమావేశం (బడ్జెట్ 2024-25) శుక్రవారం నిర్వహించారు. జిల్లా గ్రంథాలయ సంస్థకు సంబంధించిన 2023-24 అంచనాలు, పద్దులు, ఖర్చులు, 2024-25 సంవత్సరానికి గాను పద్దుల వారీగా అంచనా వేసిన ఆదాయ-వ్యయాలపై సభ్యులతో చర్చించారు. పంచాయతీల నుంచి జిల్లా గ్రంథాలయ సంస్థకు రావాల్సిన సెస్ బకాయిలను వెంటనే చెల్లించేందుకు జిల్లాలోని అన్ని జీపీలకు ఆదేశాలు జారీ చేయాలని డీపీవోకు సూచించారు. కాల్వ శ్రీరాంపూర్, ఓదెల, పెద్దపల్లి గ్రంథాలయాల పనులు పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇప్పటికే మంజూరైన పబ్లిక్ రీడింగ్ రూమ్‌లను వెంటనే ప్రారంభించాలన్నారు. జిల్లాలోని అన్ని శాఖ గ్రం థాలయాల్లో కంప్యూటర్లను ఏర్పాటు చేసి ఇంటర్నెట్ సౌకర్యం కల్పించాలని ఆదేశించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి ఏవీఎస్ రాజు, సభ్యులు డీపీవో చంద్రమౌళి, డీఈవో డీ మాధవి, జిల్లా పౌర సంబంధాల శాఖాధికారి ఎండీ అయూబ్ ఖాన్ పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీ కేసులను త్వరగా పరిష్కరించాలి

ఎస్సీ, ఎస్టీ కేసులను త్వరగా పరిష్కరించాలని అదనపు కలెక్టర్ జే అరుణశ్రీ అన్నారు. సమీకృత కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ మాట్లాడారు. రెవెన్యూ రికార్డు ప్రకారం ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు 124 ఉండగా 71 కేసులకు డబ్బులు చెల్లించారని, మిగతా 53 కేసులకు సంబంధించి త్వరలో డబ్బులు చెల్లించాలన్నారు. ఏసీపీలు మహేశ్, శ్రీనివాస్‌రావు, జిల్లా మత్స్య శాఖ అధికారి భాస్కర్, కమిటీ సభ్యులు బొంకూరి మధునయ్య, ఎస్ రాజ్ కుమార్, వైరాజ్‌కుమార్, ఎన్జీవో సభ్యులు కే రాజగోపాల్, ఎస్ రాజయ్య, రెవెన్యూ సీ సెక్షన్ సూపరింటెండెంట్ ప్రకాశ్, షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి ఎం నాగేశ్వర్, ఏఎస్‌డబ్ల్యూవో ఎం విజయపాల్ రెడ్డి, కార్యాలయ సూపరింటెండెంట్ బీ రమేశ్ బాబు, సిబ్బంది పాల్గొన్నారు.

ఇటుక బట్టీలో అధికారుల విచారణ

రామగిరి, ఫిబ్రవరి 9 : కల్వచర్ల శివారులో గల ఇటుక బట్టీల్లో జిల్లా కార్మిక శాఖ అధికారి ఎం.కోటేశ్వర్లు శుక్రవారం విచారణ చేపట్టారు. కార్మికులపై యజమానులు కొందరు దాడులు చేస్తున్నారని పలువురు రామగిరి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ విషయం తెలుసుకున్న జిల్లా కార్మిక శాఖ అధికారి, గోదావరిఖని కార్మిక శాఖ అధికారి మెరుగు శ్రీకాంత్ కార్మికుల నుంచి వివరాలు సేకరించారు. దీంతో బట్టీల యజమానులు, అధికారుల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. ఎస్ఐ రవిప్రసాద్‌కు ఫోన్ ద్వారా సమాచారం అందించడంతో వెంటనే ఆయన సంఘటనా స్థలానికి చేరుకున్నారు. యజమానులతో మాట్లాడి శాంతింపచేశారు. కార్మికులను వారి సొంత గ్రామాలకు పంపిస్తామని యజమానులు చెప్పడంతో వివాదం సద్దుమణిగింది.

12న సదరం స్లాట్ బుకింగ్

పెద్దపల్లి, ఫిబ్రవరి 9: వైకల్య నిర్ధారణ పరీక్షలకు ఈనెల 12న ఉదయం 11:35 గంటల నుంచి మీ సేవా కేంద్రాల్లో స్లాట్ బుక్ చేసుకోవాలని డీఆర్డీవో వీ శ్రీధర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కొత్తగా సదరం సర్టిఫికెట్ కావాల్సిన వారు, తాత్కాలిక సర్టిఫికెట్ ఉన్నవారు రెన్యువల్ కోసం స్లాట్ బుక్ చేసుకోవాలలని సూచించారు. దృష్టి లోపం వారికి ఈనెల 15, మార్చి14న, మానసిక వైకల్యం, బుద్ధి మాంద్యం ఉన్నవారికి, ఫిబ్రవరి 22, మార్చి 21న విని కిడి లోపం గల వారికి ఫిబ్రవరి 29, మార్చి 28న సదరం క్యాంపు నిర్వహిస్తామని వివరించారు. మీ సేవా రసీదుతో పాటు వికలాంగత్వ పరీక్షా కాపీ, ఆధార్ కార్డు జిరాక్స్, పాస్‌పోర్ట్ సైజ్ ఫొటో, వ్యక్తిగత మెడికల్ రిపోర్టులతో సదరం క్యాంపునకు హాజరు కావాలని సూచించారు.

గ్యాస్ కనెక్షన్లను అడ్డుకోవద్దు

గోదావరిఖని, ఫిబ్రవరి 9: కేంద్రం ఇస్తున్న ఉచిత గ్యాస్ కనెక్షన్లను రామగుండంలోని కొందరు డీలర్లు, బల్దియా అధికారులు, ప్రజాప్రతినిధులు అడ్డుకోవడం బాధాకరమని బీజేపీ నేత కాసిపేట లింగయ్య పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో విలేకరులతో మాట్లాడారు. మోదీ ప్రభుత్వం రెండేండ్ల కిందట రూ.42వేల కోట్లతో ప్రాజెక్టు మంజూరు చేసి గ్యాస్ ఆధారిత ఆర్ఎఫ్‌సీఎల్ వద్ద గ్యాస్ స్టేషన్ కూడా నిర్మించిందని గుర్తుచేశారు. ఒక్కో వినియోగదారుడికి రూ. 4వేల వరకు వెచ్చించి కనెక్షన్లు ఇస్తుంటే ఎందుకు ఆటంకాలు కల్పిస్తున్నారని ప్రశ్నించారు. ఈ విషయంపై మేయర్‌కు ఫిర్యాదు చేస్తానని చెప్పారు.

కల్వర్టు నిర్మాణం

కోల్‌సిటీ,ఫిబ్రవరి 9: రామగుండం పరిధిలోని 45వ డివిజన్‌లో బీఆర్ఎస్ కార్పొరేటర్ కొమ్ము వేణు శుక్రవారం స్వచ్ఛత కార్యక్రమం చేపట్టారు. ఇందులో భాగంగా కల్వర్టు, ప్రహరీ గోడ నిర్మించారు. స్వచ్ఛతపై డివిజన్ ప్రజలకు అవగాహన కల్పించారు. సింగరేణి డీవైజీఎం వసంతకుమార్, సూపర్‌వైజర్ వేణు ఉన్నారు.

ఆర్థిక సాయం

జ్యోతినగర్(రామగుండం), ఫిబ్రవరి 9: రామగుండం రైల్వేస్టేషన్ ఆటోయూనియన్ అధ్యక్షుడు రహీం భాయ్ తల్లి రెండు రోజుల క్రితం మృతి చెందింది. ఆయనను రామగుండం ఆటో యూనియన్ అధ్యక్షుడు గోపు ఐలయ్యయాదవ్ శుక్రవారం పరామర్శించారు. రూ. 5వేల నగదు ఆర్థిక సాయం అందించారు. యూనియన్ నాయకులు గాజుల రాజశేఖర్, ఆరెల్లి విజయ్‌కుమార్, రేణికుంట్ల సురేశ్, ఎండీ సర్వర్‌పాష ఉన్నారు.

ఎన్‌సీసీ కెడెట్‌కు సత్కారం

ఫర్టిలైజర్‌సిటీ, ఫిబ్రవరి 9: ఇటీవల న్యూఢిల్లీ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న సెక్రెడ్‌హార్ట్ స్కూల్ ఎన్‌సీసీ విద్యార్థి ఎస్‌కే రిజియాన్ శుక్రవారం పాఠశాలలో 9వ బెటాలియన్ కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ డానియేల్ లాడ్జమ్ జ్ఞాపికతో సత్కరించారు. అలాగే ఎన్‌సీసీ ఫస్ట్ ఆఫీసర్ జ్యోత్స్నను అభినందించారు. ఇక్కడ లెఫ్టినెంట్ కల్నల్ ఆర్ జైస్వాల్, సుబేదార్ మేజర్ సాగర్‌సింగ్ ఉన్నారు.

ఓసీపీ-1లో డైరెక్టర్ పర్యటన

యైటింక్లయిన్ కాలనీ ఫిబ్రవరి 9: సింగరేణి ఆర్జీ-3 పరిధిలోని ఓసీపీ-1లో సంస్థ డైరెక్టర్ (ఆపరేషన్‌అండ్ పా) ఎన్‌వీకే శ్రీనివాస్ పర్యటించారు. శుక్రవారం ప్రాజెక్టుకు చేరుకున్న డైరెక్టర్ వ్యూపాయింట్ ద్వారా ప్రాజెక్టు పని స్థలాలను పరిశీలించి నేరుగా ప్రాజెక్టులోకి దిగి యంత్రాల పనితీరును పరిశీలించి పలు సూచనలు చేశారు. వార్షిక ఉత్పత్తి 55రోజులుగానే ముందుగా సాధించడంపై ఉద్యోగులను అభినందించారు. ఆయన వెంట కార్పొరేట్ జీఎం కే. గురువయ్య, ఇన్‌చార్జి జీఎం ఎస్. రా ధాకృష్ణ, సేఫ్టీ అధికారి వెంకటరమణ, ఇన్‌చార్జి మేనేజర్ కోటయ్య ఉన్నారు.

ఎమ్మెల్సీని కలిసిన గ్రామస్థులు

కాల్వశ్రీరాంపూర్, ఫిబ్రవరి 9: ఎమ్మెల్సీ వెంకట్ నర్సింగరావును మండలంలోని తారుపల్లి గ్రామస్తులు శుక్రవారం కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్సీ తల్లి స్వగ్రామమైన తారుపల్లి అభివృద్ధికి సహకరించి, గ్రామానికి రావాల్సిందిగా కోరినట్లు గ్రామస్తులు తెలిపారు. మాజీ సర్పంచ్ బైరం రమేశ్, గ్రామస్తులు ఉన్నారు.

ఈ-కేవైసీ నమోదు పరిశీలన

ధర్మారం,ఫిబ్రవరి9: పత్తిపాకలో గ్యాస్ లబ్ధిదారుల పేర్లు ఈ కేవైసీలో నమోదు ప్రక్రియను తహసీల్దార్ రజిత శుక్రవారం పరిశీలించారు. గ్రామంలో ప్రజాపాలనలో వచ్చిన గృహజ్యోతి దరఖాస్తులను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేస్తున్న సందర్భంలో గ్యాస్ వినియోగదారుడి నంబర్, ఏజెన్సీ నంబర్లలో సాంకేతిక సమస్యల తలెత్తాయనే సమాచారంతో ఆమె అక్కడకు వెళ్లారు.

TEACHERS WANTED
KRISHNAVENI TALENT SCHOOLS
VEMULAWADA
Applications are invited for the following positions
- Principals for (Pre-Primary, Primary and High School)
- Trained graduate teachers for All subjects: NUR to 10th
- PET/SUPERVISORS
- Interview date: 11-02-2024 (Sunday) 9.30 am to 1.30 pm
Contact No: 90598 19019 / 90590 92677

మహారాజశ్రీ ప్రిన్సిపల్ గోదావరిఖని జూనియర్ సివిల్ న్యాయమూర్తి
O.S. No. 11/2024
వీరి మధ్య
1) బర్రె స్రవంతి &...
2) బర్రె దుర్గ భవన్ .....వాది
మరియు
1) ది జనరల్ మేనేజర్, సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్, మందమర్రి ఏరియా
2) ది కాలరీ మేనేజర్, కాసీపేట-2 ఇంక్లైన్, మందమర్రి ఏరియా, సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్,
3) ది సీ.ఎం.పీ.ఎఫ్. ఆఫీస్, గోదావరిఖని బ్రాంచ్
4) To whom so ever it may concern ...ప్రతి వాదులు
మొదటి వాది అయిన స్రవంతి గారి వివాహము తేది: 08-03-2015 నాడు బర్రె శ్రీధర్ గారితో హిందు సాంప్రదాయ ప్రకారం జరిగినది. వీరికి రెండవ వాది అయిన దుర్గ భవన్ జన్మించాడు. అయితే బర్రె శ్రీధర్ సింగరేణిలో జనరల్ మజ్దూర్‌గా ప్రతి వాది అయిన నెం. 2 గనిలో పని చేసినాడు. ఇతనికి ఈసీ నెం. 02383331. అయితే బర్రె శ్రీధర్ గారు తేది: 10-12-2023 నాడు అనారోగ్యంతో చనిపోయినాడు. అయితే బర్రె శ్రీధర్ భార్య అయిన వాది నెం. 1 గారు సింగరేణి కంపెనీని ఆశ్రయించి తన భర్త మరణాంతరము తనకు రావాల్సిన బెనిఫిట్స్ మరియు కారుణ్య నియామకం క్రింద సింగరేణి ఉద్యోగం కావాల్సిన ప్రతి వాది నెం. 2 కు దరఖాస్తు చేసినారు. అయితే బర్రె శ్రీధర్ బ్రతికి ఉన్న రోజుల్లో నామినీగా తన కుటుంబ సభ్యుల పేర్లు సర్వీసు రికార్డుల్లో వ్రాయించలేదు. కేవలం బర్రె శ్రీధర్ తన తండ్రి పేరు దుర్గయ్యను మాత్రమే సింగరేణి రికార్డు వ్రాయించినారు. కానీ దుర్గయ్య కూడా గతంలో మరణించినారు. కావున ప్రతి వాది నెం. 2 గారు తేది: 18-01-2024 రోజున వాది గారికి ఒక లెటర్ వ్రాత పూర్వకంగా ఇచ్చినారు. కోర్టు నుంచి డిక్రీ తీసుకురమ్మన్నారు. కావున వాది గారు పైన పేర్కొన్న కోర్టులో ఈ దావా వేసినారు. అయితే కోర్టు వారు పేపర్ ద్వారా బహిరంగ ప్రకటన ఇవ్వాలని ఆదేశాలు జారీ చేసినారు. కావున బర్రె శ్రీధర్‌కు సంబంధించి వారసులు, ఇతరులు ఎవరైనా ఉన్న కూడా తమ అభ్యంతరాలను వ్యక్తపర్చవచ్చును. అలాగే తేది: 01-03-2024 రోజున ఉదయం 10.30 గంటలకు పైన పేర్కొన్న కోర్టులో నేరుగా కానీ, న్యాయవాది ద్వారా కానీ వచ్చి తప్పకుండా హాజరు కాగలరని ఈ ప్రకటన పేపర్‌లో ఇవ్వడం జరిగినది. ఇతరులు ఆ తదుపరి ఎలాంటి అక్షేపణలు చెప్పినా చెల్లనేరవు.
సం/- కిలిశెట్టి సదన్ కుమార్, గూడెపు వెంకటేష్
న్యాయవాదులు, గోదావరిఖని, సెల్: 98499 52580

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
FCI శాఖ- 20321,మున్సిపల్ కాంప్లెక్స్, గోదావరిఖని, పెద్దపల్లి-505208
స్వాధీనతా ప్రకటన
రూల్ 8(1) మరియు (2) క్రింద (స్థిరాస్తి కొరకు)
దిగువ సంతకందారు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, FCI శాఖ-20321, గోదావరిఖని అధీకృత అధికారిగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3 మరియు చట్టంలోని సెక్షన్ 13(2)తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించి రుణగ్రహీత మరియు హామీదారుకు 05-12-2023 తేదీగల డిమాండ్ నోటీసు జారీ చేసి, సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా నోటీసులో తెలిపిన మొత్తం 05-12-2023 నాటికి రూ. 10,25,669/- (పది లక్షల ఇరవై ఐదు వేల ఆరు వందల అరవై తొమ్మిది రూపాయలు మాత్రమే) + వడ్డీ & వ్యయాలను తిరిగి చెల్లించవలసిందిగా కోరుతున్నారు.
రుణగ్రహీత: మెసర్స్ విఘ్నేశ్వరా టింబర్ డిపో, యజమాని: శ్రీ సతీష్ కుమార్ శ్రీపల్లి, తండ్రి వీరేశం, ఇంటి నం. 18-1-110/3/1/3/1, అడ్డగుంటపల్లి, గోదావరిఖని-505209. అకౌంట్ నం. 38336743217 (క్యాష్ క్రెడిట్), 40255662976 (FITL)
రుణగ్రహీత సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలం కావడంచేత సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8తో చదువబడే చట్టంలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ దిగువ సంతకందారు దిగువ వివరించబడిన ఆస్తిని 07-02-2024న స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీత/హామీదారుకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది.
సదరు ఆస్తితో ఏ విధమైన లావాదేవి నిర్వహించరాదని మరియు సదరు ఆస్తితో నిర్వహించబడు ఏవేని లావాదేవీలు 07-02-2024 నాటికి రూ. 10,46,914/- (పది లక్షల నలభై ఆరు వేల తొమ్మిది వందల పద్నాలుగు రూపాయలు మాత్రమే) + ఏవైనా తదుపరిగా చెల్లించిన మొత్తాన్ని తగ్గించుకుని దానిపై వడ్డీ & వ్యయాలను కలిపి సదరు మొత్తం కొరకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, FCI శాఖ-20321, గోదావరిఖని యొక్క చార్జ్‌కు లోబడి ఉంటాయని ప్రత్యేకించి రుణగ్రహీతను/హామీదారును మరియు సాధారణ ప్రజానీకాన్ని ఇందుమూలంగా హెచ్చరించడమైనది.
సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకునేందుకు లభించే సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (8)లో నిబంధనలను గమనించవలసిందిగా రుణగ్రహీతను కోరడమైనది.
స్థిరాస్తి వివరణ
రిజిస్టర్డ్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నం. 5279/2011, తేది: 30-11-2011 ప్రకారం శ్రీ శ్రీపల్లి సతీష్ కుమార్, తండ్రి వీరేశం పేరున గల రిజిస్ట్రేషన్ జిల్లా కరీంనగర్, సబ్-జిల్లా పెద్దపల్లి పరిధిలో పెద్దపల్లి జిల్లా, రామగుండం మండలం, రామగుండం మున్సిపాలిటీ, జనగాం రెవెన్యూ గ్రామం, అడ్డగుంటపల్లి లోకాలిటీ వద్ద గల 109.36 చదరపు గజాలు లేదా 91.53 చదరపు మీటర్ల విస్తీర్ణం, సర్వే నం. 597లో మున్సిపల్ ఇంటి నం. 18-1-110/3/1/3/1 కలిగిన నివాస ఇల్లు యావత్తు. సరిహద్దులు: ఉత్తరం: నీలం శ్రీనివాస్ ఖాళీ స్థలం, దక్షిణం: విక్రయదారు ఇంటి నం. 18-1-110/3, తూర్పు: రోడ్డు, పడమర: మెడికల్ అసోసియేషన్ ఖాళీ స్థలం.
ప్రదేశం: గోదావరిఖని సం/- అధీకృత అధికారి
తేది: 07-02-2024 స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
FCI శాఖ- 20321,మున్సిపల్ కాంప్లెక్స్, గోదావరిఖని, పెద్దపల్లి-505208
స్వాధీనతా ప్రకటన
రూల్ 8(1) మరియు (2) క్రింద (స్థిరాస్తి కొరకు)
దిగువ సంతకందారు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, FCI శాఖ-20321, గోదావరిఖని అధీకృత అధికారిగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3 మరియు చట్టంలోని సెక్షన్ 13(2)తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించి రుణగ్రహీత మరియు హామీదారుకు 05.12.2023 తేదీగల డిమాండ్ నోటీసు జారీ చేసి, సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా నోటీసులో తెలిపిన మొత్తం 05.12.2023 నాటికి రూ. 41,50,917/- (నలభై ఒక్క లక్షల యాభై వేల తొమ్మిది వందల పదిహేడు రూపాయలు మాత్రమే) + వడ్డీ & వ్యయాలను తిరిగి చెల్లించవలసిందిగా కోరుతున్నారు.
రుణగ్రహీత: 1. శ్రీ సతీష్ కుమార్ శ్రీపల్లి, తండ్రి వీరేశం, 2. శ్రీమతి శ్వేత శ్రీపల్లి, భర్త సతీష్ కుమార్, ఇం.నం. 18-1-110/3/1/3/1, రాజీవ్‌నగర్, గోదావరిఖని-505209. సెల్: 9866392910, 9676535535. హామీదారు: శ్రీ అబ్బోజు సత్యనారాయణ, తండ్రి జగన్నాథం, Q.N. T2/655, GM ఆఫీస్ కాలనీ, గోదావరిఖని. సెల్: 9676616056.
A/c No: 62111860834 (H/L), 36938557584 (Top Up), 37570665519 (Top Up)
రుణగ్రహీత సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలం కావడంచేత సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8తో చదువబడే చట్టంలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ దిగువ సంతకందారు దిగువ వివరించబడిన ఆస్తిని 07.02.2024న స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీత/హామీదారుకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది.
సదరు ఆస్తితో ఏ విధమైన లావాదేవి నిర్వహించరాదని మరియు సదరు ఆస్తితో నిర్వహించబడు ఏవేని లావాదేవీలు 07.02.2024 నాటికి రూ. 42,20,091/- (నలభై రెండు లక్షల ఇరవై వేల తొంభై ఒక్క రూపాయలు మాత్రమే) + ఏవైనా తదుపరిగా చెల్లించిన మొత్తాన్ని తగ్గించుకుని దానిపై వడ్డీ & వ్యయాలను కలిపి సదరు మొత్తం కొరకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, FCI శాఖ-20321, గోదావరిఖని యొక్క చార్జ్‌కు లోబడి ఉంటాయని ప్రత్యేకించి రుణగ్రహీతను/హామీదారును మరియు సాధారణ ప్రజానీకాన్ని ఇందుమూలంగా హెచ్చరించడమైనది.
సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకునేందుకు లభించే సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (8)లో నిబంధనలను గమనించవలసిందిగా రుణగ్రహీతను కోరడమైనది.
స్థిరాస్తి వివరణ
రిజిస్టర్డ్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నం. 5478/2004, తేది: 31-12-2004 ప్రకారం శ్రీ శ్రీపల్లి సతీష్ కుమార్, తండ్రి వీరేశం పేరునగల రిజిస్ట్రేషన్ జిల్లా కరీంనగర్, సబ్-జిల్లా పెద్దపల్లి పరిధిలో పెద్దపల్లి జిల్లా, రామగుండం మండలం, రామగుండం మున్సిపాలిటీ, జనగాం రెవెన్యూ గ్రామం, FCI అడ్డగుంటపల్లి లోకాలిటీ వద్దగల 110.12 చ.గజాల విస్తీర్ణం, సర్వే నం. 597లో మున్సిపల్ ఇం.నం. 18-1-110/3/1/3/1 కలిగిన నివాస ఇల్లు యావత్తూ. సరిహద్దులు: ఉత్తరం: నీలం నారాయణ ఖాళీ స్థలం, దక్షిణం: ఇం.నం. 18-1-110/3, తూర్పు: 40 అడుగుల వెడల్పు రోడ్డు, పడమర: నీలం చంద్రయ్య ఖాళీ స్థలం.
ప్రదేశం: గోదావరిఖని సం/- అధీకృత అధికారి
తేది: 07.02.2024 స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా